RNI-TELTEL/2017/72695

3 డిసెంబర్ 2022

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :274


వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## నాకు, జగ్గారెడ్డికి మధ్య ఉన్నది తోడికోడళ్ల పంచాయితీనే

- అసెంబ్లీ ఆవరణలో కలిసిన రేవంత్, జగ్గారెడ్డి
- నవ్వుతూ కరచాలనం... ఫొటోలకు పోజులు
- తాము తోడికోడళ్ల లాంటి వాళ్లమన్న రేవంత్
- ఎన్నో అనుకుంటామని, ఆపై కలిసిపోతామని వ్యాఖ్య



వివరాలు 2లో..

## అమరరాజా రూ.9500 కోట్ల పెట్టుబడి

- తెలంగాణలో ఈవీ బ్యాటరీ యూనిట్ ఏర్పాటు చేయనున్న అమరరాజా గ్రూప్
- లిథియం అయాన్ గిగా ఫ్యాక్టరీ ఏర్పాటు
- తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం
- సంతోషం వ్యక్తం చేసిన గల్లా జయదేవ్
- వచ్చే ఐదేళ్లలో మరిన్ని పెట్టుబడులు పెడతామని వెల్లడి
- ధన్యవాదాలు తెలిపిన కేటీఆర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో పె ట్టుబడులు పెట్టడానికి అనేక పరిశ్రమలు ఆసక్తి చూపుతున్నాయి. ప్రభుత్వం ఇస్తు న్న రాయితీలు, ప్రోత్సాహంతో పెట్టుబడిదారు లు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి తరలివస్తున్నారు. ఇప్పటివకే వేల పరిశ్రమలు రా ష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంతో పాటు యువత కు ఉపాధి కల్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మరో కంపెనీ రూ.9,500 కోట్ల పెట్టుబడులతో కంపెనీని నెలకొల్పడానికి ముందుకొచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో విద్యుత్ వాహనాల బ్యాటరీ తయారీ యూనిట్‌ను నెలకొల్పడానికి అమరరాజా గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ ఒప్పంద కార్యక్రమంలో పాల్గొన్న ఐటి, పరిశ్రమల మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టను న్న ఈ సంస్థకు ఆయన శుభాకాంక్షలు

-మిగతా 2లో



## చెరువుల్లోకి 400 కోట్ల చేప పిల్లలు

2016-17 నుంచి 350 కోట్ల వ్యయం

26 వేల కోట్ల సంపద సృష్టి

ఈ ఏడాది 62 కోట్ల పిల్లలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాల నే ఉద్దేశంతో 2016-17లో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రా రంభించిన ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం దిగ్విజయంగా కొనసాగుతున్నది. నాటి నుంచి నేటి వరకు ఏకంగా 400 కోట్ల చేప పిల్లలను ఉచితంగా అందజేసింది. దీనికోసం ప్రభుత్వం సుమా రు రూ.350 కోట్లు ఖర్చుపెట్టింది.

-మిగతా 2లో



## నెలాఖరులో రాష్ట్రానికి రాష్ట్రపతి

3 రోజులపాటు హైదరాబాద్‌లో శీతాలకాల విడిది

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది కోసం హైదరాబాద్ రానున్నారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఆమె పర్యటన ఖరారైంది. సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఆమె బస చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి నిలయం ఆమె పర్యటనను ఖరారు చేసింది. రాష్ట్రపతిగా ఎన్నికైన తరువాత ద్రౌపది ముర్ము రాష్ట్ర పర్యటనకు రావడం

-మిగతా 2లో

## కల్వకుంట్ల కవితకు సీబీఐ నోటీసులు..

### డిసెంబరు 6న విచారణకు రావాలని పిలుపు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో శుక్రవారం రాత్రి కీలక పరిణామం చోటుచేసు కుంది. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సీబీఐ 160 crpc కింద నోటీసులు పంపింది. లిక్కర్ స్కాం వ్యవహారంలో కవిత వివరణ తీసుకునేందుకు సీబీఐ ఈ నోటీసు ఇచ్చింది. ఈనెల 6వ తారీఖున ఉద యం 11 గంటలకు తమ ముందు హాజరుకావాలని నోటీసుల్లో సీబీఐ తెలిపింది. హైదరాబాదు లేదా ఢిల్లీలో ఎక్కడైనా సీబీఐ ముందు హాజరు కావాలని పేర్కొంది. రెండు రోజుల క్రితమే (నవంబరు 30న రాత్రి) ఢిల్లీ లిక్కర్ స్కాం కీలక నిందితుడు అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేరును ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చేర్చింది. ఈ పరిణామం చోటుచేసుకున్న రెండు రోజుల్లోనే సీబీఐ నుంచి కల్వకుంట్ల కవితకు నోటీసులు ఇష్యూ కావడం గమనార్హం.

**అమిత్ అరోరా ఫోన్ కాల్ డేటాలో కవిత నెంబర్**

అమిత్ అరోరా ఫోన్ కాల్ డేటాలో కవిత ఫోన్ నెంబర్ ఉందని.. ఆయనతో ఎమ్మెల్సీ కవిత పలు సార్లు మాట్లాడారని రిమాండ్? రిపోర్టులో పొందుపరిచారు. అమిత్ అరోరా తన ఫోన్ నుంచి కవితకు

-మిగతా 2లో






## ఆ ముగ్గురినీ ఈ నెల 5 వరకు అరెస్టు చేయొద్దు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో టిఆర్ఎస్ ఎంఎల్ఏల కొనుగోలు కుట్ర కేసులో విచారణను ఎదుర్కొంటున్న ఒక వ్యక్తితో కలిసి పని చేస్తున్న ముగ్గురికి కేరళ హైకోర్టు శు క్రవారం అరెస్టు చేయకుండా తాత్కాలిక రక్షణ కల్పించింది. కోచ్చిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పని చేస్తున్న ఈ ముగ్గురు జగ్గు స్వామి

-మిగతా 2లో

## విద్యకు 10 శాతం నిధులు

### 'మనఊరు-మనబడి'తో సర్కారు బడులకు మహర్దశ

### ఆర్థిక మంత్రి హరీశ్‌రావు వెల్లడి



**సిద్దిపేట (శుభ తెలంగాణ):** కేంద్ర ప్రభుత్వం మాడల్ స్కూళ్లను రద్దు చేస్తే.. తెలంగాణ ప్రభుత్వం వాటి బాధ్యత తీసుకున్నదని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మూడు రోజులపాటు జరిగే జిల్లా స్థాయి ఇన్‌స్పైర్, 50వ రాష్ట్రీయ బాలల వైజ్ఞానిక ప్రదర్శనను శుక్రవారం ఆయన తిలకించారు. రాబోయే రోజుల్లో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌లో 10 శాతం నిధులను విద్యాభివృద్ధికి వినియోగిస్తున్నట్టు తెలిపారు. 'మనఊరు-మన బడి' పథకం ద్వారా రూ.7 వేల కోట్లతో బడుల ఆధునీకరణ పనులు చేపట్టినట్టు చెప్పారు. 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థినులకు ప్రయోజనం చేకూరేలా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13 లక్షల మందికి హెల్త్ హైజీనిక్ కిట్స్-శానిటరీ కిట్స్ పంపిణీ

-మిగతా 2లో

## జాత్యహంకార ధోరణిని ఎదురించాలి



**లండన్(శుభ తెలంగాణ):** బ్రిటిష్ రాజ కుటుంబంలో జాత్యహంకార ధోరణి వెలుగుచూసిన నేపథ్యంలో దానిపై ఆ దేశ ప్రధాని రిషి సునాక్ స్పందించారు. జాత్యహంకార ధోరణి ఎప్పుడు, ఎక్కడ ఎదురైనా తప్పనిసరిగా ఎదురించాలన్నారు. బాల్యంలో తాను కూడా జాత్యహంకారాన్ని ఎదుర్కొన్నానని, అయితే

-మిగతా 2లో

## బాసర ట్రిపుల్ ఐటీని మూసివేసేందుకు కుట్ర

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** టీఆర్ఎస్ నేతలు కబ్జా చేసిన భూముల చిట్టా అంతా తమ దగ్గర ఉందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కబ్జా చేసిన భూములను తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతామని చెప్పారు. బాసర ట్రిపుల్ ఐటీ కాలేజీని మూసివేసేందుకు సీఎం కేసీఆర్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అందుకే ట్రిపుల్ ఐటీ విద్యార్థులను వేధిస్తున్నారని తెలిపారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి



-మిగతా 2లో

## వైఎస్ కుటుంబం తెలంగాణలో అనేక కబ్జాలకు పాల్పడింది

- తన వద్ద ఆధారాలు ఉన్నాయన్న కాంగ్రెస్ నేత
- ఓపెన్ డిబేట్ కు అయినా సిద్ధమని వెల్లడి
- అందరి చరిత్రలు బయటపెడతానన్న జగ్గారెడ్డి



-మిగతా 2లో

## జర జాగ్రత్త.. తెలంగాణలో పెరగనున్న చలి తీవ్రత..

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బంగాళాఖాతంలో దక్షిణ అండమాన్ సముద్రంలో డిసెంబర్ 4న తుఫాను ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రభావంతో డిసెంబర్ 5న నాటికి ఆగ్నేయ బంగాళాఖాతం, దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఇది డిసెంబర్ 7వ తేదీ ఉదయం నాటికి పశ్చిమ వాయవ్యంగా పయనించి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రాష్ట్రంలో హైదరాబాద్‌తో పాటు చుట్టూ పక్కల ప్రాంతాలు, ఉమ్మడి ఆదిలాబాద్‌లో జిల్లాలో చలి ప్రభావం ఎక్కువగా ఉంది. ఉదయాన్నే దట్టమైన పొగ మంచు కట్టేస్తోంది. కొన్ని ప్రాంతాల్లో 10-15 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో జనాలు బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. రాబోయే ఐదురోజుల పాటు కూడా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆకాశం పాక్షికంగా మేఘావృతమై, పొగమంచు సంభవించే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఉపరితలంపై దక్షిణం నుంచి

-మిగతా 2లో



శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శనివారం | మేడ్చల్
3 డిసెంబర్ 2022
www.subhatelangana.in



## వైఎస్ కుటుంబం తెలంగాణలో అనేక కబ్జాలకు పాల్పడింది


**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే జగ్గారెడ్డి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంపై తీవ్ర ఆరోపణలు చేశారు. వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల, ఆమె భర్త అనిల్ కుమార్, ఏపీ సీఎం జగన్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి బావమరిది తెలంగాణలో భూకబ్జాలకు పాల్పడ్డారని వెల్లడించారు. మాదాపూర్ తో పాటు, తెలంగాణలోని అనేక ప్రాంతాల్లో వీరు కబ్జాలకు పాల్పడ్డారని వివరించారు. ఇప్పటికీ ఉన్న ఆ కబ్జాలపై ఆధారాలు కూడా చూపిస్తానని జగ్గారెడ్డి వెల్లడించారు. ఇందులో ఎలాంటి సందేహం అవసరంలేదని, కావాల్సి వస్తే తాను ఓపెన్ డిబేట్ కు అయినా సిద్ధమేనని స్పష్టం చేశారు. అందరి చరిత్రను బయటపెడతానని అన్నారు. అందరూ అవినీతిపరులు... ఆమె ఒక్కటే నీతిపరురాలు అన్నట్టుగా మాట్లాడుతున్నారని షర్మిలపై విమర్శలు చేశారు. షర్మిలకు సరైన చరిత్ర లేదని, ఆమె ఇతర నాయకుల చరిత్రల గురించి మాట్లాడడం ఏంటని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. రాజశేఖర్ రెడ్డికి తెలిసి చేశారో, తెలియకుండా చేశారో కానీ, ఈ కబ్జాల పర్వంలో షర్మిల, బ్రదర్ అనిల్, జగన్ తదితరులు ఉన్నారని ఆరోపించారు.

## జర జాగ్రత్త.. తెలంగాణలో పెరగనున్న చలి తీవ్రత..

-మొదటి పేజి తరువాయి

తూర్పు దిశగా వేగంగా గాలులు వీచే అవకాశముందని పేర్కొంది. దీని ప్రభావంతో క్రమంగా ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరుగుతుందని తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 19 డిగ్రీలుగా ఉండే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని ఆదిలాబాద్‌లో 13.7 డిగ్రీలు, భద్రాచలం 22 డిగ్రీలు, దుండిగల్ 18.7 డిగ్రీలు, హకీంపేట 18.1 డిగ్రీలు, హనుమకొండ 19 డిగ్రీలు, హైదరాబాద్ 18.4 డిగ్రీలు, ఖమ్మం 20 డిగ్రీలు, మహబూబ్‌నగర్ 21 డిగ్రీలు, మెదక్ 16.6 డిగ్రీలు, నల్లగొండ 19 డిగ్రీలు, నిజామాబాద్ 17.6 డిగ్రీలు, రామగుండం 17.5 డిగ్రీలు నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రాగల ఐదు రోజులు వాతావరణం పొడిగా ఉంటుందని తెలిపింది.

## ముగ్గురి ఐఐటీ స్టూడెంట్స్ కు బంపర్ ఆఫర్.. రోజుకు లక్ష శాలరీతో జాబ్ ఆఫర్స్




భారీ శాలరీల ప్యాకేజీలతో ఐఐటీ విద్యార్థులు దుమ్ము లేపుతున్నారు. ఏటా తమ రికార్డులను తామే తిరగరాస్తున్నారు. తాజాగా ఐఐటీ ఢిల్లీ, ఐఐటీ బాంబే, ఐఐటీ కాన్పూర్ కు చెందిన ముగ్గురు స్టూడెంట్స్ కు ఏకంగా రూ.4 కోట్ల వార్షిక వేతన ప్యాకేజీని ఓ కంపెనీ ఆఫర్ చేసింది.అమెరికాకు చెందిన ట్రేడింగ్ కంపెనీ జేన్ స్ట్రీట్ క్యాపిటల్ ఈ ముగ్గురు ఐఐటీ స్టూడెంట్స్ కు ప్రీ ప్లేస్మెంట్‌ఆఫర్స్‌ఇచ్చింది. సంవత్సరానికి రూ.4 కోట్ల ప్యాకేజీ అంటే.. ప్రతినెల దాదాపు రూ.30 లక్షలకుపైగా శాలరీని వారు అందుకుంటారు. ఈ లెక్కన ప్రతిరోజు వారు వేతనంగా లక్ష రూపాయలకుపైగా పొందుతారు. ఇక ఇటీవల ఐఐటీ రూర్కీకి చెందిన ఓ స్టూడెంట్ కు రూ.1.6 కోట్ల వార్షిక వేతనంతో ఓ కంపెనీ జాబ్ ను ఆఫర్ చేసింది. మరోవైపు ఐఐటీ కాన్పూర్ కు చెందిన ఫైనలియర్ స్టూడెంట్స్ లో 519 మందికి జాబ్ ఆఫర్స్ వచ్చాయి. వీటిలో 207 ప్రీ ప్లేస్మెంట్ ఆఫర్లు ఉన్నాయి. ఐఐటీ కాన్పూర్ స్టూడెంట్ కువచ్చిన అత్యధిక వార్షిక వేతన ప్యాకేజీ రూ1.9 కోట్లు. రూ.కోటికిపైగా విలువచేసే ప్యాకేజీలకు అందుకున్న ఐఐటీ కాన్పూర్ స్టూడెంట్స్ దాదాపు 33 మంది ఉన్నారు. ఐఐటీ మద్రాస్ కు చెందిన దాదాపు 333 మంది విద్యార్థులకు కూడా తాజాగా ప్లేస్మెంట్ ఆఫర్లు వచ్చాయి. విద్యార్థులకు జాబ్ ఆఫర్స్ ఇచ్చిన కంపెనీల్లో క్వాల్ కామ్, మైక్రో సాఫ్ట్, హనీ వెల్, టెక్సాస్ ఇన్ స్ట్రుమెంట్స్, గోల్డ్ మన్ శాచ్స్ వంటివి ఉన్నాయి.

## ఫాంహౌస్ కేసు.. సిట్ అధికారిపై ఏసీబీ కోర్టు సీరియస్

ఫాంహౌస్ కేసులో సిట్ అధికారి గంగాధర్?పై ఏసీబీ కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నిందితుల బెయిల్ షూరిటీలో స్థానికులనే పరిగణలోకి తీసుకోవాలని.. సిట్ మెమో ఇవ్వటంపై న్యాయమూర్తి మండిపడ్డారు. షూరిటీలపై డైరెక్షన్ ఇవ్వటానికి మీరెవరంటూ ప్రశ్నించారు. భేషరతుగా క్షమాపణలు చెప్పకుంటే. కోర్టు ధిక్కరణగా పరిగణిస్తామని హెచ్చరించారు. దీంతో సిట్ అధికారి ఏసీపీ గంగాధర్ కోర్టుకు క్షమాపణ చెప్పారు. కోర్టు సీరియస్ అవడంతో మెమోను వెనక్కి తీసుకున్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ముగ్గురు నిందితులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. రెండు పక్షాల వాదనలు విన్న తర్వాత షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. నిందితులు రామచంద్ర భారతి, నందకుమార్, సింహయాజి వేర్వేరుగా దాఖలు చేసుకున్న పిటిషన్లపై జస్టిస్ చిల్లకూరు సుమలత విచారణ జరిపారు. ఒక్కొక్కరు రూ.3 లక్షల వ్యక్తిగత బాండ్ సమర్పించాలని.. అంతే మొత్తానికి రెండు షూరిటీలు సమర్పించాలని స్పష్టం చేశారు. పాస్‌పోర్టులను పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని.. ఇవ్వకుంటే వాటిని పోలీసులు సీజ్ చేయాలని సూచించారు. నిందితులు దేశం విడిచి వెళ్లరాదని ఆదేశించింది.సిట్ చార్జిషీట్ దాఖలు చేసేవరకు ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల మధ్య సిట్ ఎదుట విచారణకు హాజరు కావాలని.. కేసు దర్యాప్తునకు సహకరించాలని సూచించింది. కేసుతో సంబంధం ఉన్న వారిని ప్రలోభపెట్టకూడదని, బెదిరించకూడదని పేర్కొంది.

## నాకు, జగ్గారెడ్డికి మధ్య ఉన్నది తోడికోడళ్ల పంచాయితీనే

**హైదరాబాద్ :** టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మధ్య కొంతకాలంగా ఎడం పెరిగిన సంగతి తెలిసిందే. అయితే నేడు అసెంబ్లీ ఆవరణలో ఇద్దరి మధ్య ఆసక్తికర సంభాషణ చోటుచేసుకుంది. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తమ మధ్య జరిగేది పట్టించుకోవాల్సిన అవసరంలేదని, తమది తోడికోడళ్ల పంచాయితీ అని చమత్కరించారు. ఒక ఇంట్లో ఉండే తోడికోడళ్లు ఎన్నో అనుకుంటారు, ఆ తర్వాత కలిసిపోతారు... తాము కూడా అంతేనని రేవంత్ రెడ్డి అన్నారు. అయితే మీడియా ఓ అడుగు ముందుకేసి మీలో పెద్దకోడలు ఎవరని ప్రశ్నించగా, ఇప్పుడు కలిశామో లేదో అప్పుడే తామిద్దరి మధ్య దూరం పెంచేందుకు ప్రయత్నిస్తోందంటూ మీడియాపై రేవంత్ ఛలోక్తి విసిరారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి స్పందిస్తూ, తాను రేవంత్ గురించి చెప్పాలనుకున్నది చెప్పేశానని స్పష్టం చేశారు. ముందొక మాట వెనుక ఒక మాట మాట్లాడే అలవాటు తనకు లేదని, అసెంబ్లీ ఎన్నికల వరకు ఇక రేవంత్ రెడ్డి గురించి మాట్లాడబోనని చెప్పారు. రేవంత్ రెడ్డి పాదయాత్రకు తన మద్దతు ఉంటుందని వెల్లడించారు. ఎన్ని అనుకున్నా తాము కలిసుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి, రేవంత్ నవ్వుతూ ఫొటోలకు పోజులిచ్చారు.

# అమరరాజా రూ.9500 కోట్ల పెట్టుబడి

-మొదటి పేజి తరువాయి

తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఇచ్చిన హామీ మేరకు పెట్టుబడులకు అమరరాజా ముందుకొచ్చిందని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. అమరరాజా కంపెనీకి అ న్నివిధాలా అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు. తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చిన జయదేవ్‌కు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రానికి వచ్చిన మరో భారీ పెట్టుబడి ఇ ది అని, సుమారు రూ.9,500 కోట్లు పెట్టుబడు లు రావడం గొప్ప విషయమని మంత్రి తెలిపా రు. ఇక్కడ మానవ వనరులు సమృద్ధిగా ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ఆ సంస్థ శుక్రవారం అవగాహన ఒప్పం దం కుదుర్చుకుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు అమరరాజా సంస్థ ముందుకొచ్చింది. విద్యుత్ వాహనాలకు అవసరమయ్యే బ్యాటరీల యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలో 9వేల 500 కోట్లు పెట్టుబడి పెట్టడంతో పాటు 4,500 మంది ఉపాధి కల్పించనున్నట్లు అమరరాజా గ్రూప్ ప్రకటించింది. ఈ మేరకు మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో ఈవీ బ్యాటరీల తయారీ యూనిట్‌తో పాటు లిథియం అయాన్ గిగా ఫ్యా క్టరీ నెలకొల్పనున్నట్లు వెల్లడించింది. పెట్టుబడులకు తెలంగాణ అనుకూలమైన ప్రదేశమని అమరరాజా సంస్థ చైర్మన్, ఎండి గల్లా జయదేవ్ పేర్కొన్నారు. నూతన సాంకేతికతతో బ్యాటరీల తయారీ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడిం చారు. వచ్చే 10 ఏళ్లల్లో తెలంగాణలోరూ.9,500 కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నామని ఆయన తెలిపారు. తెలంగాణలోనూ తమ సంస్థను ఏర్పాటు చేస్తుండడం సంతోషంగా ఉందని జయదేవ్ పేర్కొన్నారు. 37 ఏళ్లుగా అమరరాజా సేవలందిస్తోందని ఆయన తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టే విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని అమరరాజా సంస్థను తెలంగాణ ప్రభుత్వం గతంలో కోరిందని, ప్రస్తుతం ఇప్పుడు కుదిరిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత తమ సంస్థ పెట్టుబడులన్నీ ఎపికే పరిమితమయ్యాయని ఆయన పేర్కొన్నారు. పలు కారణాల వల్ల తెలంగాణలో పెట్టుబడులు పెట్టి కార్యకలాపాలు మొదలుపెట్టలేకపోయామని ఆయన వెల్లడించారు.

**విధానపరమైన అంశాలపై విస్తృతంగా విశ్లేషించాం: గల్లా**

భారత్‌లో నెలకొన్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా లిథియం అయాన్ బ్యాటరీల తయారీపై గత కొన్నేళ్లుగా కసరత్తు చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం పెట్టుబడులు పెట్టేందుకు సరైన ప్రాంతం కోసం చూశామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల్లో నెలకొన్న పరిస్థితులు, విధానపరమైన అంశాలపై విస్తృతంగా విశ్లేషించామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని జయదేవ్ పేర్కొన్నారు. ఈ ఒప్పందం కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ జయేష్ రంజన్, టి ఫైబర్ ఎండి, సీఈఓ సుజయ్, ఇతర ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితకు సీబీఐ నోటీసులు..

-మొదటి పేజి తరువాయి

10 సార్లు కాల్ చేసినట్లు ఈడీ పేర్కొంది. లిక్కర్ స్కాం బయటికి వచ్చినప్పటి నుంచి ఆధారాలు లేకుండా చేసే ప్రయత్నం చేశారని..అందులో భాగంగానే ఫోన్లు మార్చారని ఈడీ అధికారులు చెప్పారు.

నా నివాసంలో కలుసుకోవచ్చని

**సీబీఐ అధికారులకు చెప్పాను : కవిత**

" ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో వివరణ కోరుతూ జఖీ్రా.జ సెక్షన్ 160 ప్రకారం జదీ× నాకు నోటీసులు జారీచేసింది. వారి అభ్యర్థన మేరకు డిసెంబర్ 6వ తేదీన హైదరాబాద్‌లోని నా నివాసంలో కలుసుకోవచ్చని అధికారులకు తెలియజేశాను" అని ఎమ్మెల్సీ కవిత వెల్లడించారు.

**అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో..**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత పేరును ఈడీ అధికారులు ప్రస్తావించారు. నవంబరు 30న ఉదయం అరెస్ట్ అయిన అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో కవిత పేరును చేర్చారు. ఆమ్? ఆద్మీ పార్టీకి కమీషన్ల కోసమే ఢిల్లీ లిక్కర్ పాలసీలో అత్యధికంగా మార్జిన్ పెట్టారని అందులో ఆరోపించారు. ఆమ్? ఆద్మీ పార్టీ తరఫున విజయ్ నాయర్ వందకోట్ల ముడుపులు తీసుకున్నట్లు చెప్పారు. విజయ్ నాయర్ కు సౌత్ గ్రూప్ నుంచి రూ.100 కోట్లు అందాయని, సౌత్ గ్రూప్ లో ఎమ్మెల్సీ కవిత, ఏపీ వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు, శరత్ రెడ్డి ఉన్నారని

ఈడీ తెలిపింది. 2021 డిసెంబర్ నుంచి ఈ ఏడాది ఆగస్టు వరకు కవిత 10 ఫోన్లు మార్చారని..ఆ 10 ఫోన్ల IMEI నెంబర్లను అమిత్ అరోరా 32 పేజీల రిమాండ్ రిపోర్టులో ఈడీ అధికారులు ప్రస్తావించారు. అయితే 2021 సెప్టెంబరు 1వ తేదీన ఒకేరోజు ఎమ్మెల్సీ కవిత, బోయినపల్లి అభిషేక్? రావు, సీఏ బుచ్చిబాబు ఫోన్లు మార్చినట్లు పేర్కొన్నారు.

**ఎవరీ అమిత్ అరోరా ?**

గురుగ్రామ్ కు చెందిన అమిత్ అరోరా బడ్డీ రిటైల్ కంపెనీ డైరెక్టర్‌గా ఉన్నారు. ఢిల్లీ మద్యం పాలసీ రూపకల్పనలో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా సన్నిహితుల్లో అమిత్ ఒకరు.ఇవాళ ఉదయం ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈడీ మద్యం వ్యాపారి అమిత్ అరోరాను అరెస్ట్ చేసింది. సిసోడియాకు అర్జున్ పాండే, దినేశ్ అరోరా, అమిత్ అరోరా అత్యంత సన్నిహితులు కాగా.. వీరిలో దినేశ్ అరోరా సీబీఐ కేసులో అప్రూవర్‌గా మారాడు. అధికారులు అతడి స్టేట్?మెంట్ కూడా రికార్డు చేశారు.

**9 నెలల్లో 10 ఫోన్లు మార్చిన ఎమ్మెల్సీ కవిత**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో దాదాపు 36 మంది నిందితులు/అనుమానితులు ఉన్నారని అమిత్? అరోరా రిమాండ్? రిపోర్టులో ఈడీ పేర్కొంది. వారందరూ దాదాపు 170 ఫోన్లను వినియోగించారని.. అయితే వాటిలో కేవలం 17 ఫోన్లే తమకు దొరికాయని ఈడీ తెలిపింది. అమిత్? అరోరా వాడిన 11 ఫోన్లను, ఎమ్మెల్సీ కవిత వాడిన 10 ఫోన్లను ఆధారాలు దొరకకుండా ధ్వంసం చేశారని పేర్కొంది. 2021 డిసెంబర్ నుంచి ఈ ఏడాది ఆగస్టు వరకు (9 నెలల్లో ) కవిత 10 ఫోన్లు మార్చారని ఈడీ తెలిపింది. ఆ 10 ఫోన్ల IMEI నెంబర్లను అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో పొందుపరిచింది. ఈ కేసులో ధ్వంసమైన మొత్తం 153 ఫోన్ల విలువ దాదాపు రూ.1.38 కోట్లు ఉంటుందని ఈడీ అంచనా వేసింది.

## జాత్యహంకార ధోరణిని ఎదురించాలి

-మొదటి పేజి తరువాయి

ఇప్పుడు దేశం పురోగమించిందని తాను విశ్వసిస్తున్నానని చెప్పారు. అయితే బ్రిటన్ రాజ కుటుంబం గురించి కానీ, ఇటీవల అక్కడ వెలుగుచూసిన సంఘటన గురించి కానీ సునాక్ నేరుగా ప్రస్తావించకపోవడం గమనార్హం. జాత్యహంకారాన్ని ఎదుర్కోవడంలో దేశం అద్భుతమైన ప్రగతి సాధించిందని, అయితే దాన్ని నిర్మూలించే పని ఇంకా పూర్తి కాలేదని రిషి సునాక్ చెప్పారు. అందుకే అది ఎప్పుడు కనిపించినా ఎదిరించాలన్నారు. ప్రిన్స్ విలియం గాడ్ మదర్ లేడీ సుసాన్ హసీ జాత్యహంకార ధోరణి ప్రదర్శించారనే ఆరోపణలు కలకలం రేపాయి. ఆమె ఓ ఆఫ్రికన్‌తో వ్యవహరించిన తీరు విమర్శలకు దారితీసింది. ఈ నేపథ్యంలోనే రిషి తన అభిప్రాయాలను వ్యక్తంచేశారు. ఆఫ్రికా, కరీబియన్ మూలాలుగల బ్రిటిష్ జాతీయురాలు ఎన్‌గోజీ ఫులని (%చీస్త్రశీఓఱ ఖీబశ్రీఞఱఅఱ%) ట్విటర్లో వెల్లడించిన విషయాలు ఈ వివాదానికి కారణమయ్యాయి. రాయల్ ఎయిడ్ సుసాన్ హసీ తనను పదేపదే "ఆఫ్రికాలో ఏ ప్రాంతం నుంచి వచ్చారు మీరు?" అని ప్రశ్నించడం హింసించినట్లుగా అనిపించిందని చెప్పారు. కింగ్ ఛార్లెస్ సతీమణి కెమిల్లా ఆతిథ్యమిచ్చిన ఓ కార్యక్రమానికి తాను హాజరయ్యానని, అప్పుడు హసీ పదేపదే ఆ ప్రశ్న అడగడం బాధించిందన్నారు. చివరకు "నేను ఇక్కడే పుట్టాను, బ్రిటిషర్‌ను" అని చెప్పానని తెలిపారు.

ఈ నేపథ్యంలో రాయల్ ఎయిడ్ హసీ తన పదవికి రాజీనామా చేశారు. తాను ప్రవర్తించిన తీరుకు క్షమాపణ కోరారు. బకింగ్‌హామ్ ప్యాలెస్ విడుదల చేసిన ప్రకటనలో కూడా సుసాన్ హసీ వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదని, తీవ్రంగా విచారించదగినవని పేర్కొన్నారు.

## చెరువుల్లోకి 400 కోట్ల చేప పిల్లలు

-మొదటి పేజి తరువాయి

ఈ పథకం ద్వారా మత్స్యకారుల ఆదాయం పెరగడంతో పాటు సుమారు రూ. 26 వేల కోట్ల సంపద సృష్టి జరిగింది.

ఈ ఏడాది ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమం చివరి దశకు చేరుకున్నది. రూ.65 కోట్ల ఖర్చుతో 83 కోట్ల చేప పిల్లలను, రూ. 25 కోట్ల ఖర్చుతో 10 కోట్ల రొయ్య పిల్లలను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు 21 వేల జలవనరుల్లో సుమారు 62 కోట్ల చేప పిల్లలను చెరువుల్లోకి విడుదల చేశారు. వీటిలో 35-40 ఎంఎం చేపలు 42 కోట్లు ఉండగా, 80-100 ఎంఎం పెద్ద చేప పిల్లలు 20 కోట్లు ఉన్నాయి. 3.5 కోట్ల రొయ్య పిల్లలను కూడా ఎంపిక చేసిన నీటి వనరుల్లో విడుదల చేశారు. వారంలో మొత్తం పంపిణీ పూర్తికి అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే దాదాపు 15 మేజర్ జిల్లాల్లో పంపిణీ పూర్తయింది.

**యాప్‌తో పర్యవేక్షణ.. రూ.12 కోట్లు ఆదా**

గతంతో పోల్చితే ఈ ఏడాది వేగంగా, పకడ్బందీగా చేప పిల్లల పంపిణీ చేపట్టారు. టెండర్ల నుంచి మొదలుకొని, చెరువుల్లోకి చేపలు చేరే వరకు ఎక్కడా అవకతవకలు జరగకుండా చర్యలు చేపట్టారు. టెండర్లలో జాగ్రత్తగా వ్యవహరించిన అధికారులు గతంతో పోల్చితే చేప పిల్లల ధర తగ్గేలా చేశారు. తద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.12 కోట్లు ఆదా అయ్యాయి. పంపిణీలో అవకతవకలను అడ్డుకునేందుకు ఈ ఏడాది కొత్తగా మత్స్యమిత్ర యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. టెండరుదారు చేపల చెరువు నుంచి చేపలను లోడ్ చేయడం నుంచి చెరువులో వేసే వరకు యాప్ ద్వారా పర్యవేక్షించారు.

## ఆ ముగ్గురినీ ఈ నెల 5 వరకు అరెస్టు చేయొద్దు

-మొదటి పేజి తరువాయి

అనే వ్యక్తితో తాము సన్నిహితంగా ఉన్నందున తెలంగాణ పోలీసులు తమను అరెస్టు చేసే అవకాశముందంటూ ముందస్తు బెయిలుకోసం కేరళ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న కోర్టు ఈ ముగ్గురినీ పోలీసులు ఇప్పటివరకు నిందితులుగా పేర్కొనలేదని అభిప్రాయపడింది. అయినప్పటికీ ఈ నెల 5న ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకునేంత వరకు వీరిని అరెస్టు చేయవద్దంటూ తాత్కాలిక రక్షణ మంజూరు చేసింది. హైదరాబాద్‌లోని తన ప్రధాన కార్యాలయంలో హాజరు కావాలని కోరుతూ ఈ కేసును దర్యాప్తు చేస్తున్న తెలంగాణ పోలీసు ప్రత్యేక దర్యాప్తు బృందం( సిట్) నోటీసులు జారీ చేయడంతో ఈ ముగ్గురు కోర్టును ఆశ్రయించారు.

తెలంగాణలోని రాజకీయ కుట్రలో తమకు ఏ విధమైన సంబంధం లేదని ఈ ముగ్గురు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. నలుగురు టీఆర్ఎస్ ఎంఎల్ఎల కొనుగోలు యత్నం కేసులో బిజెపి సీనియర్ నేత బిఎల్ సంతోష్, కేరళకు చెందిన జగ్గూ స్వామి, తుషార్ వెల్లపల్లి, బి శ్రీనివాస్‌లు సిట్ విచారణను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే.

## నెలాఖరులో రాష్ట్రానికి రాష్ట్రపతి

-మొదటి పేజి తరువాయి

ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్.. పోలీస్, ఆర్మీ, కంటోన్మెంట్ అధికారులతో త్వరలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. కాగా, కరోనా ప్రభావంతో గత రెండేండ్లుగా రాష్ట్రపతి శీతాకాల విడిది రద్దు అయ్యింది.

రాష్ట్రపతి షెడ్యూల్ ఇదీ..

ఈ నెల 28న ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ రాక, 29న బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో వివిధ రంగాల ప్రముఖులు, అతిథులతో భేటీ, 30న సాయంత్రం ఢిల్లీకి తిరుగు ప్రయాణం.

**నేడు తిరుమలకు ద్రౌపది ముర్ము**

రెండు రోజుల తిరుమల పర్యటన నిమి త్తం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం తిరుమల రానున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల, తిరుపతిలో పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా స్వల్పంగా ట్రా ఫిక్ ఆంక్షలను విధించి, ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు.

## విద్యకు 10 శాతం నిధులు

-మొదటి పేజి తరువాయి

కార్యక్రమం మరో 20 రోజుల్లో ప్రారంభించనున్నట్టు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. యువత, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం స్కిల్ సెంటర్ల ద్వారా కృషిచేస్తున్నట్టు చెప్పారు. వరుస ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదలవుతున్నాయని తెలి పారు. నిరుద్యోగులు శ్రమించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆయన కోరారు. అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని హరీశ్‌రావు తెలిపారు.

## బాసర ట్రిపుల్ ఐటీని మూసివేసేందుకు కుట్ర

-మొదటి పేజి తరువాయి

మాట తప్పారని చెప్పారు. రైతులకు రుణమాఫీ చేయలేదని..నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని.. నోటిఫికేషన్లు లేక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో వాటాలు పెట్టడానికి కేసీఆర్ కుటుంబానికి వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని బండి సంజయ్ ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని బండి సంజయ్ అన్నారు. పోలీస్ వ్యవస్థకు తాము వ్యతిరేకం కాదన్నారు. కొంతమంది పోలీసులు ప్రమోషన్లు, పదవుల కోసం ముఖ్యమంత్రి చెప్పినట్టు పనిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీకి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక తమ పార్టీకి చెందిన కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లా నర్సాపూర్ కు చేరుకున్న బండి సంజయ్ పాదయాత్రకు అపూర్వ స్వాగతం లభించింది. మహిళలు బండి సంజయ్ కు హారతులు ఇచ్చి వెల్ కమ్ చెప్పారు.

## షాద్ నగర్ లో భారీగా గంజాయి పట్టివేత.. నలుగురు అరెస్ట్..



**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లాలోని షాద్ నగర్ లో భారీగా గంజాయి పట్టుబడింది. పాన్ షాపుల్లో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ శివారులో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నాలుగు కిలోలకు పైగా గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేశారు పోలీసులు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యార్థులే టార్గెట్ గా గంజాయి చాక్లెట్లు విక్రయాలు జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

# సమసిన 'ఇవ-యశోద చిత్ర వివాదం లోక్ అదాలత్ వేదికగా పరిష్కారం....

## ఇరు పక్షాలకూ చీఫ్ జడ్జి శ్రీమతి రేణుక యారా అభినందన...

## ఇరు పక్షాల సత్వర సానుకూల స్పందనపై ప్రశంసలు..



(నాంపల్లి /శుభ తెలంగాణ) సమంత ప్రధాన పాత్రలో నటించిన 'యశోద' చిత్ర విషయంలో నిర్మాత, దర్శకులు మరియు 'ఇవ-ఐవీఎఫ్' సంస్థ మధ్య తలెత్తిన వివాదం ఈ శుక్రవారం సిటీ సివిల్ కోర్టు లోక్ అదాలత్ సమక్షం లో సుఖాంతంగా ముగిసింది.రెండవ అదనపు చీఫ్ జడ్జ్ శ్రీ కె.ప్రభాకర్ రావు చొరవతో రెండు వైపుల నుంచి సానుకూల స్పందన రావడంతో న్యాయస్థానం లో ఈ సమస్య నేడు రాజీ మార్గంలో సమసిపోయింది.'ఇవ-ఐవీఎఫ్' సంస్థను కించపరచాలనే ఉద్దేశం తమకు లేదని, చిత్రం షూటింగ్ సమయంలో ట్రేడ్ మార్క్ విషయం లో తెలియక జరిగిన పొరపాటు వల్లనే ఈ వివాదం తలెత్తిందని నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ న్యాయస్థానం ముందు స్పష్టత ఇచ్చి తమ తప్పును సరిదిద్దుకున్నారు.దర్శకులు సైతం అదే అభిప్రాయాన్ని న్యాయస్థానం లో వ్యక్తం చేశారు.ఇకపైన సంస్థకు ఎలాంటి నష్టం జరగకుండా ఆ సంస్థ పేరును ఉచ్చరించే డైలాగులను,సంస్థ లోగో దృశ్యాలను చిత్రం నుంచి తొలగిస్తున్నట్లు 'ఇవ-ఐవీఎఫ్'యాజమాన్యానికి తెలియజేయడంతో పాటు లోక్ అదాలత్ సమక్షం లో కోర్టుకు కూడా రాత పూర్వక హామీ ఇచ్చారు.దీంతో సిటీ సివిల్ కోర్టులో 'ఇవ-ఐవీఎఫ్' దాఖలు చేసిన పిటిషన్‌ను మేనేజింగ్ డైరెక్టర్ మోహన్‌రావు ప్రతివాదులతో ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా రాజీ పడి ఉపసంహరించుకున్నారు.'ఇవ-ఐవీఎఫ్' ప్రతిష్టను దిగజార్చేలా చిత్రంలో సన్నివేశాలున్నాయంటూ మోహన్‌రావు నవంబరు మూడవ వారంలో సిటీ సివిల్ కోర్టులో పరువునష్టం దావా వేశారు.దీన్ని విచారించిన రెండవ అదనపు చీఫ్ జడ్జి శ్రీ కె.ప్రభాకర రావు డిసెంబరు 30వ తేదీ వరకు ఓటీటీ ప్లాట్‌ఫారంలో యశోద చిత్రాన్ని విడుదల చేయవద్దంటూ ఆదేశాలు జారీచేశారు.న్యాయస్థానం నోటీసులకు స్పందించిన చిత్ర నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ 'ఇవ-ఐవీఎఫ్' యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి జరిగిన పొరపాటుకు కారణాన్ని వివరించి దిద్దుబాటు చర్యలకు హామీ ఇచ్చారు.దీంతో ఇరు పక్షాల మధ్య కుదిరిన ఏకాభిప్రాయంతో న్యాయమూర్తి కేసును లోక్ అదాలత్ కు పంపించారు.రాజీ మార్గం లో కేసు ఉపసంహరణ కోసం ఉభయ పక్షాలు నేడు లోక్ అదాలత్‌ను ఆశ్రయించారు.ఉభయ పక్షాల అంగీకారంతో లోక్ అదాలత్ లో ఈ కెసు కేవలం ఇరవై రోజుల్లో పరిష్కరమైంది.సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ శ్రీమతిరేణుక యారా లోక్ అదాలత్ కాంప్రమైజ్ అవార్డును ఉభయ పార్టీలకు నేటి శుక్రవారం సాయంత్రం అందజేశారు.ఈ సందర్భంగా చీఫ్ జడ్జి శ్రీమతిరేణుక యారా మాట్లాడుతూ, ఉభయ పక్షాలూ ఆరోగ్యకరమైన వాతావరణంతో చర్చలు జరపడం, సానుకూల దృక్పథం తో ఆలోచించి ఎలాంటి ఆర్థిక పరమైన డిమాండ్ లేకుండా పరిష్కారానికి మార్గాలు వెదుక్కోవడం అభినంద నీయం అన్నారు.పంతాలు పట్టింపులకు బదులుగా లోక్ అదాలత్ స్ఫూర్తి తో సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలన్న అభిప్రాయంతో ఇరు పక్షాలూ చర్చల ద్వారానే దీన్ని సాధించడం ఆదర్శనీయమని,ప్రతివాది చిత్ర నిర్మాత శివలెంక శంభుప్రసాద్‌ను, పిర్యాదు దారు 'ఇవ-ఐవీఎఫ్' మేనేజింగ్ డైరెక్టర్ మోహన్‌రావును ప్రశంసించారు.

కోర్టుల్లో ఏండ్ల తరబడి జరిగే విచారణకు బదులుగా సత్వర పరిష్కారం కోసం చొరవ తీసుకోవడం మంచి పరిణామమని అన్నారు.లోక్ అదాలత్ లో పరిష్కరించబడిన కేసులలో వాది చెల్లించిన కోర్టు ఫీజు వాపసు అందించబడుతుందని రెండవ అదనపు చీఫ్ జడ్జ్ శ్రీ కె ప్రభాకర్ రావు అన్నారు.ఉభయ పక్షాలు పట్టుదలలకు పోకుండా ఎలాంటి సివిల్ వివాదాన్ని అయినా అతి తక్కువ సమయంలో, అతి తక్కువ ఖర్చుతో రాజీమార్గంలో పరిష్కరించుకోవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ కే మురళీమోహన్ అన్నారు.ఈ కార్యక్రమం లో రెండవ అదనపు చీఫ్ జడ్జి ప్రభాకర్ రావు,లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి కే మురళీమోహన్ , ఇరు పక్షాల న్యాయవాదులు పాల్గొన్నారు.

# స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుండి విడిపోయి సొంత శాఖగా ఏర్పడిన వికలాంగుల సంక్షేమ శాఖ...

## దేవేందర్ తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్......



(హైదరాబాద్ /శుభ తెలంగాణ) ఎంతో మంది వికలాంగుల పోరాటమే రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు స్త్రీ శిశు సంక్షేమ వయోజన సంక్షేమ శాఖగా ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖ ప్రత్యేకంగా వికలాంగులు వయోవృద్ధుల శాఖగా రూపు మార్చుకుంటుందని సాంఘిక సంక్షేమ వికలాంగుల సంక్షేమ శాఖ మాత్యులు కొప్పుల ఈశ్వర్ తెలిపారు.శుక్రవారం నాడు ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ,డిపార్ట్మెంట్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజేబులిటీ సీనియర్ సిటిజన్స్ అండ్ ట్రాన్స్ జెండర్స్ పర్సన్స్ వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖగా మార్చేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చొరవతో ప్రభుత్వ ఉత్తర్వు 33, 34 జారీ చేయడం జరిగిందని అన్నారు. దీనితో వికలాంగుల సంక్షేమ శాఖ ఈ రోజు నుండి స్వతంత్ర శాఖగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పెద్దాపురం దేవేందర్ హర్షం వ్యక్తం చేయడమే కాక తమ శాఖ స్వతంత్ర శాఖగా ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్,వికలాంగుల కార్పోరేషన్ ఛైర్మన్ డా.కేతి రెడ్డి వాసుదేవ రెడ్డి గార్లకు మరియు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెద్దాపురం దేవేందర్ తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ call:9182880805.

# గ్రీష్మంత్ కు వేద పండితుల ఆశీర్వచనం....

## మైత్రి ఎంక్లేవ్ లో ఘనంగా నామకరణ మహోత్సవం...

(కాప్రా /శుభ తెలంగాణ) జెన్ కో డైరెక్టర్ ఆఫ్ కమర్షియల్ డాక్టర్ టి ఆర్ కే రావు, మధుమతి దంపతుల మనవడు గ్రీష్మంత్ నామకరణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ, ప్రముఖ దేవి ఉపాసకుడు శివ స్వామి సమక్షంలో బాలుడు గ్రీష్మంత్ కు నామకరణం చేశారు.ఆ పండితులందరూ దీర్ఘాయుష్మాన్ భవ: అంటూ చిన్నారికి ఆశీర్వచనాలు ఇచ్చారు.సైనిక్ పురిలోని మైత్రి ఎంక్లేవ్ క్లబ్ హౌజ్ లో శ్రీకరణ్ ఉద్దేశ్, వైష్ణవిల సుపుత్రుడు గ్రీష్మంత్ నామకరణం గురువారం ఘనంగా నిర్వహించగా.. ప్రముఖులు, బంధుమిత్రులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జెన్ కో సిఎండి ప్రభాకర్ రావు, మాజీ ప్రధాని పివి నరసింహారావు తనయుడు పివి ప్రభాకర్ రావు, రవీందర్ రావు, మాజీ సిబిఐ డైరెక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ వెంకట్ రామారావు, పాములపర్తి బాబురావు, తనుగుల రేవతి, టిఏజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు, ధామిని దంపతులు కూడా హాజరై బాబును మనసారా దీవించారు.




## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు




సంగారెడ్డి జిల్లా రైకోడ్ మండల పరిధిలోనీ మాందాపూర్ గ్రామంలో శుక్రవారం కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రాయికోడ్ తాసిల్దార్ ప్రభూలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాదాపూర్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ప్రభులు మాట్లాడుతూ ఆయా గ్రామాలలో అక్కడక్కడ కొన్ని భూములకు సంబంధించిన సమస్యలు ఉన్నాయని సాధ్యమైనంత వరకు వాటిని అన్నిటిని పరిష్కరించ నున్నట్లు చెప్పారు. పట్టాదారుల పేర్లలో తప్పులు, నమోదైన, సర్వే నంబర్ మిస్సింగ్ అయిన, పౌతి మార్పు చేసుకోవాలనుకున్న, తదితర ధరణి సమస్యల పరిష్కారం కొరకు మీసేవ సెంటర్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వాటిని వెంటనే పరిశీలించి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పరిష్కరించు నాట్లు తెలిపారు. అంతకు ముందు సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు గ్రామ సర్పంచ్ సంగమేశ్ పటేల్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బస్వరాజ్ పటేల్, తాసిల్దార్ ప్రభులు ను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మైపాల్ యాదవ్, జంబిగీ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన దళితులు.

కామరెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేసినటువంటి జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమంత్ సిందేకు దళిత నాయకులు పిట్లం మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్లయ్య దళిత నాయకులు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. పిట్లం మండల ప్రజలు పడుతున్నటువంటి బాధను చూసి నిరంతరం కృషిచేసి 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేసినటువంటి ఎమ్మెల్యే షిండేకు ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, కృతజ్ఞతలు తెలియజేశారు. నేడు ఆసుపత్రి నిర్మాణం భూమి పూజకు తన్నీరు హరీష్ రావు, విచ్చేస్తున్నారు. కావున మండల ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## దివ్యాంగులకు ఫిజియోథెరపీ చికిత్సలు.



కామారెడ్డి ఇలా పిట్లం మండల కేంద్రంలోని, భవిత సెంటర్లో శుక్రవారం నాడు దివ్యాంగులకు ఎంఈఓ దేవి సింగ్ ఆధ్వర్యంలో, డాక్టర్ విశాలాక్షి ఫిజియోథెరపీ చికిత్సలు 12 మందికి నిర్వహించారు. కార్యక్రమంలో, వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఇంటి దగ్గర కొన్ని వ్యాయమాలు చేయించాలని వారి ఆరోగ్యం పై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. అనంతరం ఈ కార్యక్రమంలో, దివ్యాంగుల ఉపాధ్యాయులు కమల్, కిషోర్ మరియు గంగాధర్, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దరెడ్డిపేటలో నూతనంగా ఐలమ్మ రజక సంఘం ఏర్పాటు



పుల్కల్ మండలం పెద్దారెడిపేట గ్రామంలో రజకులు సమావేశం ఏర్పాటు చేసుకొని నూతనంగా ఐలమ్మ రజక సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నారు, అనంతరం సంఘం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు., ఈ సంఘానికి అధ్యక్షుడిగా చాకలి శివుడు,ఉపాధ్యక్షుడు గా చాకలి చెంద్రయ్యా, కార్యదర్శి చాకలి మొగులయ్యా, ఉపకార్యధర్శి చాకలి బాగయ్యా, కోశాధికారి చాకలి సంగయ్య, ఉపకోషాధికారి చాకలి సుభాష్ మరియు సలహాదారులు చాకలి అడివయ్య,ఎల్లయ్య,గాలయ్య,సంగయ్య, మరియు ఆర్గనైజర్స్ చాకలి సంగ్రాం రాజు, అంబదాస్, ఆనంద్,రవి,సంగమేశ్వర్, శ్రావణ్ కుమార్, విజయరామరాజు,గణేష్, మహేష్, ప్రవీణ్,నాగరాజు,%ఎ% రమేష్, %ఎ% యాదయ్య, ఈశ్వర్ లు ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ రజకులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని మరియు అన్ని రంగాలలో రజకులు ముందంజ వేయాలని తెలిపారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పేరును తమ రజక సంఘానికి ఐలమ్మ రజక సంఘం అని పెట్టుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

## ప్రపంచ ఎయిడ్స్ ర్యాలీ ప్రారంభం వెంకటేసులు




సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గురువారం రోజున శ్రీ వెంకటేశ్వర కళాశాలలోని ఎన్ సి సి మరియు ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలోని ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వెంకటేసులు ర్యాలీని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎయిడ్స్ కు మందు లేదు నివారణ ఒక్కటే మార్గం అన్నారు. ఈ ర్యాలీలో శ్రీనివాస్, కవిత, రజిని కుమార్ మరియు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ డాక్టర్ నిర్లక్ష్యంతో అమాయక ప్రాణాలు బలి

హాస్పిటల్




హాస్పటల్ నుంచి కోలుకొని వచ్చిన మారు





మృతుడు రంజ పాత ఫైల్ ఫోటో

ఆర్ఎంపీ డాక్టర్ నిర్లక్ష్యంతో అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు . తెలిసి తెలియని వైద్యం చేసి జనం ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారు. ఫలితంగా కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొందరు చావు వరకు వెళ్లి తిరిగి వస్తున్నారు. తాజాగా వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని పత్తిపాక తండాలో ఓ వ్యక్తికి ఆర్ఎంపీ డాక్టర్ చేసిన వైద్యం అతని ప్రాణాలపైకి తెచ్చింది. మండలంలోని ఆర్ఎంపీ నిర్వాకంతో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. పేరుకు ఆర్ఎంపీ వైద్యుడే అయినా ఎంబీబీఎస్ వైద్యుడి స్థాయిలో ట్రీట్మెంట్ చేస్తున్నప్పటికీ జిల్లా వైద్యాధికారులు పట్టించుకోని పరిస్థితి నెలకొంది. పత్తిపాక తండకు చెందిన బోడ రంజా అనే గిరిజనుడు గత నవంబర్ నెల 18 తారీకున బోడ రంజా (58 ) గుగులోతు మారు(42 )వీరిద్దరూ మోకాళ్ళ నొప్పులు ఉండడంతో చికిత్స కోసం మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న అమృత ప్రథమ చికిత్స ఆలయం అనే ఆర్.ఎంపీ. డాక్టర్ ఎన్.రాజు. వద్దకి వైద్యం కోసం వెళ్లగా అతడు 900 రూపాయల బిల్లు తీసుకొని రెండు ఇంజక్షన్లు వేసి ఐదు రోజులకు గాను గోలీలు ఇచ్చారని అలాగే ఆ గోళీలు ఉదయం ఏడు.. సాయంత్రం ఏడు వేసుకోవాలని ఆర్ఎంపి తెలిపారని .. అలా చేయడంతో మరుసటి రోజే మనిషి మొత్తం నల్లగా మారి పోవడంతో ఆందోళన చెంది వెంటనే మళ్ళీ ఆర్.ఎంపి.డాక్టర్ రాజును సంప్రదించగా అతను వేరే మందులు ఇస్తానని తెలపడంతో.. అతని వైద్యంపై పలు అనుమానాలు వ్యక్తం కావడంతో మండల కేంద్రంలో ఉన్న పోలీసులను ఆశ్రయించి జరిగిన విషయాలన్నీ పోలీసులకు తెలియజేశారు.ఫిర్యాదు ఇచ్చిన వెంటనే.. ఓ ప్రైవేట్ హాస్పిటల్ కీ తరలించగా. ఆర్.ఎంపి. ఇచ్చిన ఇంజక్షన్లు మందుల తో రంజా, మారు, వీరిద్దరూ మొత్తం నల్లగా మారారని ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, తాండవాసులు, అంతా కలిసి సర్పంచ్ కీ జరిగిన సంగతి తెలుపగ.. ఆర్. ఎంపీ. దగ్గరికి సర్పంచ్ తో పాటు తండ వాసులు వెళ్లగా విషయం తెలుసుకున్న.. ఆర్.ఎంపి.డాక్టర్ రాజు పరారి కావడంతో.. నెక్కొండ పోలీసులకు సమాచారం ఇచ్చి మెరుగైన వైద్యం కోసం నర్సంపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యం తో గూగులోతు మారు అనే మహిళా కోలుకొని ఇంటికి చేరుకుంది .. కాని బోడ రంజా పరిస్థితి మాత్రం విషమించడంతో హుటాహుటిన హైదరాబాద్ లోని ఎం. ఎన్. జె. లో కీ తరలించగా అక్కడ కూడా బోడ రంజా కోలుకోకపోగా వెంటనే అక్కడ ఉన్న వైద్యులు ఉస్మానియాకు తరలించారు. ఉస్మానియాలో చికిత్స పొందుతూ అక్కడ వైద్యులు ఇంటికి వెళ్ళమని చెప్పడంతో.. అతని స్వగ్రామం చేరుకున్నారు. చేరుకున్న మూడు రోజుల అనంతరం బోడ రంజా పరిస్థితి విషమించి ఇంటి వద్దనే శుక్రవారం 10 గంటల ప్రాంతాన మృతి చెందాడు.. మృతుడు బోడ రంజాకీ ఓ భార్య,ఒక కొడుకు ఉన్నారు.. భార్య లక్ష్మి, కొడుకు వెంకన్న,ఈ నిరుపేద కుటుంబానికి చెందిన మృతుడు బోడ రంజా భార్యా పిల్లలు నిత్యం కూలిచేస్తేనే ఇల్లు గడుస్తుందని తండావాసులు తెలిపారు. మృతుడు బోడ రంజా, కొడుకు వెంకన్నకు ముగ్గురు ఆడకూతురులు ఉన్నారు.. వీరి బాధ్యత కూడా తాత అయిన రాంజానే చూసుకునేవాడని తాండవాసులు తెలిపారు.ఈ నిరుపేద కుటుంబాన్ని.. ఎలాంటి అర్హత లేని ఆర్.ఎంపీ. డాక్టర్ వైద్యం వల్లే ఆ కుటుంబం పెద్దను కోల్పోయారని గ్రామ సర్పంచ్ బానోతు గంగమ్మ, అన్నారు. ఆర్.ఎం.పి డాక్టర్ రాజు పై కఠిన చర్యలు తీసుకొని ఆ నిరుపేద కుటుంబాన్నీ ప్రభుత్వం ఆదుకోవాలని తమ కుటుంబ సభ్యులు,తండావాసులు కోరారు.

## టిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు



హైదరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మద్దిరాల మండల కేంద్రానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మేడుదుల అనిల్ యాదవ్, గ్రామ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి రాకేష్ గౌడ్, యూత్ నాయకులు మేడుదుల యాకస్వామి, సాయి, పోతరాజు సతీశ్,లింగరాజు ,బత్తుల సాయి గౌడ్,కొమ్ము రమేష్, రామచంద్రాపురం గ్రామానికి చెందిన యూత్ నాయకులు వల్లపు శ్రీకాంత్, లోకేష్,ప్రవీణ్, కొమ్ము చరణ్, రాజు వారితో పాటు పలువురు నాయకులు టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది.నూతనంగా టిఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఏ రజాక్ మరియు రామచంద్రాపురం సర్పంచ్ వెలుగు వెంకన్న,మద్దిరాల గ్రామ శాఖ అధ్యక్షులు వడ్డాణం మధుసూదన్, ఉప సర్పంచ్ మల్లాల నర్సయ్య, గూడ వెంకట్ రెడ్డి, వల్లపు రమేష్ యాదవ్, వల్లపు నరేశ్ యాదవ్, ఎరకలి ఉదయ్, వల్లపు పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా సమస్యలను పరిష్కరిస్తా

- కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి



**ఎల్బీనగర్** :మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని హయత్ నగర్ అంజలి రెసిడెన్సి లో నెలకొన్న సమస్యలు అభివృద్ధి పనుల గురించి కాలనీ సంక్షేమ సభ్యులు స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిగిలి ఉన్న భూగర్భ డ్రైనేజీ త్రాగునీరు సిసి రోడ్ల పనులను తొందర్లోనే ప్రారంభిస్తామన్నారు. కాలనీలో వివిధ సమస్యలను దశలవారీగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎమ్డబ్ల్యూఎస్, ఎస్బి, జలమండలి అధికారులు ఏఈ రాజు, డబ్ల్యూఐ నర్సింగ్ రావు, రాజు నాయక్, కాలనీవాసులు సత్యనారాయణరెడ్డి, రఘునాథ్ రెడ్డి, ఎన్. శ్రీనివాస్, నాగభూషణం, సిహెచ్. శ్రీనివాస్, శేఖర్, సుధాకర్, నాయకులు కడారి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## కనుమరుగవుతున్న బిజెపి



తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలో బిజేపి పార్టీ పుంజుకుంటుంది. దానికి డోర్నకల్ లో మాత్రం అందుకు విరుద్ధంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా డోర్నకల్ నియోజకవర్గంలో బలమైన నాయకత్వం లేకపోవడం బిజెపి పార్టీ మైనస్. గతంలో ఎమ్మెల్యేగా పోటి చేసినా లక్ష్మణ్ నాయక్ ఇంతవరకు నియోజకవర్గంలో ఏ ప్రజా సమస్యలపై పోరాటం చేయకపోవడం గమనార్హం. డోర్నకల్ నియోజకవర్గంలో ఎంతో మంది నాయకులు బిజెపి తీర్థం పుచ్చుకోవాలని ఉన్న ముందుకు రాకపోవడం కొసమెరుపు. గతంలో ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మణ్ నాయక్ హనుమకొండలో ఉంటూ అప్పుడప్పుడు డోర్నకల్ కి నేనే బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థినని ఏర్పడుతుంది. ఇప్పటికైనా బిజెపి అధిష్టానం డోర్నకల్ నియోజకవర్గంలో బలమైన అభ్యర్థి రంగంలోకి దించాలని లేకుండా అలా కాకుండా గతంలో పోటీ చేసిన అభ్యర్థి మళ్లీ పోటీలో ఉంటే ఆ పార్టీకి డిపాజిట్ కూడా రాదని బీజేపీ అభిమానులు వాపోతున్నారు. ఇప్పటికైనా డోర్నకల్ నియోజకవర్గంపై బీజేపీ అధిష్టానం దృష్టి పెడుతుందో లేదో చూడాలి..


## ఆకట్టుకున్న రీజినల్ లెవెల్ ఇగ్నైట్ ప్రోగ్రాం

- ముఖ్య అతిధులుగా డిప్యూటీ సెక్రటరీ ఎం. శ్రీనివాస రెడ్డి ,
- రీజినల్ కోఆర్డినేటర్ పి. ఎస్. కళ్యాణి




**ఇబ్రహీంపట్నం** :ఇబ్రహీంపట్నం పట్టణం లోని గిరిజన గురుకుల పాఠశాలలో నవంబరు 29, 30 లలో రీజినల్ లెవెల్ ఇగ్నైట్ ప్రోగ్రాం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్ మరియు సంగారెడ్డి జిల్లాలో ఉండే గిరిజన గురుకుల పాఠశాల మరియు కళాశాలలకు చెందిన దాదాపు 1000 మంది విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ పోటీల్లో వ్యాసరచన, క్విజ్, ఫ్యాన్సీ డ్రెస్, డ్రాయింగ్, సైన్స్ ఫెయిర్, యూత్ పార్లమెంట్ మొదలగు పోటీలు నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎం. శ్రీనివాస రెడ్డి, డిప్యూటీ సెక్రటరీ, పి. ఎస్. కళ్యాణి, రీజినల్ కోఆర్డినేటర్ పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. అశోక్ నగర్ లో జరిగే రాష్ట్ర స్థాయిలో జరిగే కార్యక్రమంలో ఇదేవిధంగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నళిని మోహన్, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలి




- కేంద్ర సినియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నీతిష్ వ్యాస్
- అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఓటరు జాబితాలో పేర్లు తొలగింపు ప్రక్రియ వివాద రహితంగా నిర్వహించాలి
ఓటరు జాబితా పై జిల్లా ఎన్నికల అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించిన కేంద్ర సీనియర్ భారత దేశ సినియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితీష్ వ్యాస్
పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలని కేంద్ర సినియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నీతిష్ వ్యాస్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు
శుక్రవారం కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నీతష్ వ్యాస్ రాష్ట్ర సీఈఓ వికాస్ రాజ్
33 జిల్లాల ఎన్నికల అధికారులతో ఓటరు జాబితా సవరణ 2023 పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఎన్నికల కమిషన్ నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని ఆయన ఆదేశించారు
ఎన్నికల సమయంలో ఓట్ల తొలగింపు పై ఎలాంటి వివాదాలకు తావు లేకుండా నిబంధనలను పకడ్బందీగా పాటిస్తూ క్షేత్రస్థాయి విచారణ తర్వాత మరణించిన వారిని శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లు రెండు సార్లు స్వీకరించుకొని జాబితా నుంచి తొలగించాలని ఆయన సూచించారు
రాష్ట్రంలో పోలింగ్ కేంద్రాల వివరాలు ఓటరు జాబితాలో వస్తున్న అభ్యంతరాలు నూతన ఓటర్ దరఖాస్తులు ఓటర్ కార్డుల పంపిణీ ఆధార్ కార్డు ఓటర్ ఐడి లింక్ చేయడం పై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు
జిల్లాలో 17 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవచ్చని 18 సంవత్సరాలు నిండిన తర్వాత వారికి ఓటు హక్కు లభిస్తుందని తెలిపారు ప్రతి సంవత్సరం ఇక పై 4 సార్లు (జనవరి 1, ఏప్రిల్ 1,జూలై 1 అక్టోబర్ 1) ఓటర్ జాబితా అప్డేట్ అవుతుందని పేర్కొన్నారు
జిల్లాలలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఓటర్ల నుంచి ఆధార్ కార్డు వివరాలు తీసుకొని ఓటర్ ఐడి కి లింక్ చేయాలని ఆదేశాల ప్రకారం ఇది తప్పనిసరి కాదని ఓటర్లు అభ్యంతరం లేకపోతే స్వీకరించాలని తెలిపారు
ఓటర్ నమోదు కార్యక్రమం పూర్తి పారదర్శకతో జరగాలని ప్రతి వారం నూతన ఓటర్ల నమోదు ఓటర్ల వివరాలను అన్ని రాజకీయ పార్టీలు ప్రతినిధులకు అందజేయాలని జాబితా ప్రజలకు సైతం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు జిల్లాలో నూతనంగా జారీచేసిన ఓటర్ ఐడి కార్డులు వారికి అందే విధంగా పంపిణీ చేపట్టాలని ఆయన సూచించారు. జిల్లాలో దివ్యాంగులు సెక్స్ వర్కర్ ట్రాన్స్ జెండర్ లు వర్గాల్లో 18 సంవత్సరాల నిండిన వారందరికీ ఓటు హక్కు అందేలా కృషి చేయాలన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు ఆర్డీవోలు వెంకా రెడ్డి కిషోర్ కుమార్ రాజేంద్ర కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## స్వరాష్ట్రానికి విచ్చేసిన సింధు కు శుభాకాంక్షలు

- మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్ రెడ్డి



**ఎల్బీనగర్** :ఐఎఫ్ఎస్ శిక్షణ కోసం ఉత్తర ప్రదేశ్ దేహ్రడూంలో పూర్తి చేసుకొని స్వరాష్ట్రానికి విచ్చేసిన గడ్డి అన్నారం ఫ్లోర్ లీడర్ బద్దుల వెంకటేష్ యాదవ్ కూతురు బత్తుల సింధు యాదవ్ సందర్భంగా ఆమె నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పవన్ తిరుమలరెడ్డి శ్రీశైలం యాదవ్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన కార్మికులకు చెక్కులు పంపిణీ చేసిన....

- టిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్.....

**కుత్బుల్లాపూర్** : కుత్బుల్లాపూర్ గత నెల కిందట బొల్లారం పారిశ్రామిక ప్రాంతంలో మీనాక్షి పారిశ్రామిక ప్రాంతంలో మీనాక్షి పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది హిమ్మత్ సింగ్, ఒకరు మృతి చెందరు ఇద్దరూ తీవ్ర గాయాలు కాగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు కూడా మృతి చెందారు మృతిచెందిన కుటుంబ సభ్యుల చేత గతంలో టీఆర్ఎస్ కె వి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ పరిశ్రమ ఎదుట ధర్నా చేపట్టారు ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు బిజెపి,టిఆర్ఎస్ నాయకులు. కుటుంబ సభ్యులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని ధర్నా చేపట్టారు. కంపెనీ యజమాన్యం స్పందించి అప్పుడు చనిపోయిన కార్మికునికి ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షలు రూపాయలు. ఇస్తానని హామీ ఇచ్చారు ఇప్పుడు చనిపోయిన ముగ్గురు కార్మికులకు అరవై లక్షల రూపాయలు. చెక్కును టిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కి అందజేశారు.చనిపోయిన బాధిత కుటుంబ సభ్యులను పిలిచి కంపెనీ యజమాన్యంతో మాట్లాడి కంపెనీలో వాళ్ళ కుటుంబ సభ్యులకు,అరవై లక్షల రూపాయల, చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి, బిజెపి నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్ చారి, సంతోష్ గౌడ్, మనోజ్ కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com